
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
ఖమ్మం - నల్లగొండ
భద్రాద్రి కొత్తగూడెం
సూర్యాపేట
యాద్రాద్రి భువనగిరి
బుధవారం
27 మార్చి 2024
పేజీలు : 08



## ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ వెంకట్రావు




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లో నేను ఓటు వేస్తాను.. ఎందుకంటే.. నేను ఇండియన్ అనే నినాదంతో ఉన్న సెల్ఫీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.స్వీప్‌లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ సెల్ఫీ కేంద్రంలో జిల్లా కలెక్టర్ ఎస్.వెంకట్రావు,అదనపు కలెక్టర్ బీఎస్. లతలు ఫొటో దిగారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఓటు ప్రాధాన్యతను అందరూ గుర్తించాలని, అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు. వివిప్యాట్, సెల్ఫీ పాయింట్లు మండల కేంద్రాలలో, నియోజకవర్గాలలో సెల్ఫీ కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.ఎన్నికలు పూర్తయ్యేంత వరకు ఈ సెల్ఫీ కేంద్రాన్ని కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యాక్రమంలో జడ్పీ సిఈఓ అప్పారావు, డీపీఆర్ఓ పీడీ రమేష్, డిఈఓ అశోక్, డిటిడిఓ శంకర్, ఏఓ సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ఇది జాతీయ రహదారేనా

**నిత్యం రోడ్డుకు అడ్డంగా గేదెల రాకపోకలు**

**ఇబ్బంది పడుతున్న వాహన చోదకులు**

**పొంచి ఉన్న ప్రమాదం**

**అధికారులు చర్యలు తీసుకోవాలి**





**దేవరకొండ మార్చి 26 జనంసాక్షి:** కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారి పై దేవరకొండ పట్టణంలో నిత్యం వేల సంఖ్యలో వాహనాలు తిరుగుతూ ఉంటాయి. రద్దీగా ఉండే ఈ జాతీయ రహదారిపై పశువులు తిరుగుతూ ఉంటే ప్రమాదాలు జరగడానికి అవకాశాలు ఉండడంతోపాటు ఇది జాతీయ రహదారేనా అన్న అనుమానం రాక మానదు . నిత్యం రహదారికి అడ్డంగా గేదెలు తిరుగుతుండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందిగా మారాయి. దీంతో ప్రమాదాలు చోటు చేసుకుంటయని ఇకనైనా రోడ్డుపై పశువులు గేదెలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు, వాహన చోదకులు కోరుతున్నారు.




## జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

**అధికారులను ఆదేశించిన ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి - జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష**

ఖమ్మంజిల్లా బ్యూరో, మార్చి26(జనంసాక్షి) యాసంగి 2023-24 ధాన్యం వరి కోతల షెడ్యూల్ ప్రకారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అధికారులను ఆదేశించారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి హైదరాబాద్ లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుంచి రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి ధాన్యం కొనుగోలు, వేసవిలో త్రాగునీటి సరఫరా ప్రణాళికపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్ లతో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ, యాసంగి పంట కోతలకు వస్తున్న నేపథ్యంలో జిల్లా స్థాయిలో వరి కోతల ప్రకారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల

మిగతా 2లో..

# పిచ్చి కుక్కల స్వైర విహారం..

**- చిన్నారులపై కుక్కల దాడి.. - భయాందోళనలో గ్రామస్థులు..**
**- కుక్కల దాడిపై విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాయం..**







**బూర్గంపహాడ్ మార్చి 26 (జనంసాక్షి)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పిచ్చి కుక్కల స్వైర విహారం చేసి చిన్నారులపై విచక్షణా రహితంగా దాడి చేసి తీవ్రంగా గాయపరచిన సంఘటన మంగళవారం జరిగింది. దీనికి సంబంధించి బాధిత కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో కుక్కలు స్వైరవిహారం చేయడంతో రోడ్డుపై, ఇళ్ల ముందు ఆడుకుంటున్న ఐదుగురు చిన్నారులు, కొందరు వ్యక్తులపై దాడిచేశాయి. ఈ సంఘటనలో తీవ్రంగా గాయపడిన చిన్నారులు, ఇద్దరు వ్యక్తులను స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించారు. ఈ ఘటనతో గ్రామ ప్రజలు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. పదుల సంఖ్యలో కుక్కలు రోడ్లపైకి వచ్చి వాహనదారులు, వచ్చిపోయేవారిపై దాడులకు దిగుతున్నాయని, రాత్రి సమయంలో ఇక చెప్పనవసరం లేదు,

మిగతా 2లో..

# పిచ్చి కుక్కల స్వైర విహారం..



వీధి కుక్కలు గుంపులు గుంపులుగా వచ్చి పోయే వారిని గాయపరుస్తున్నాయి. దీనితో గ్రామస్తులు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని భయబ్రాంతులకు గురి అవుతున్నారు. దీనిపై పంచాయతీ అధికారులు స్పందించి కుక్కలను నిర్మూలించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

**కుక్కల దాడిపై విచారం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే పాయం.**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల కేంద్రంలో పిచ్చికుక్కలు దాడిలో గాయపడిన భాధితులపట్ల పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచారం వ్యక్తంచేశారు. వైద్యచికిత్సల నిమిత్తమై బూర్గంపహాడ్ మరియు భద్రాచలం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో అడ్మిట్ అయిన సదురు చిన్నారులు, బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని సంబధిత వైద్య ఉన్నతాధికారులతో మాట్లాడారు.

# సీఎం పీఆర్వో దూదిపాళ్ల విజయ్‌కుమార్ కు సన్మానం



కారేపల్లి, మార్చి(జనంసాక్షి) :
సీఎం రేవంత్‌రెడ్డి పీఆర్వో దూదిపాళ్ల విజయ్‌కుమార్ ను హెూమియోపతిక్ మెడికల్ ఆసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు జాతీయ అవార్డు గ్రహిత డాక్టర్ పరికపండ్ల అశోక్ ఘనంగా సన్మానించారు. హైదరాబాద్‌లో దూదిపాళ్ల విజయ్‌కుమార్‌ను మంగళవారం కలిసిన డాక్టర్ అశోక్ శాలువ కప్పి పుష్పగుచ్చం ఇచ్చి అభినందించారు. ఈసందర్భంగా డాక్టర్ అశోక్ మాట్లాడుతూ కారేపల్లి మండలం కొత్తకమలాపురంకు చెందిన దూదిపాళ్ల విజయ్‌కుమార్ 17 ఏండ్ల పాత్రికేయ వృత్తిలో అత్యున్నత స్థాయికి ఎదిగారన్నారు. పల్లెటూరు నుండి దేశరాజధానికి వరకు విజయ్‌కుమార్ పయనం సాగటంలో అనేక విజయాలు ఆయన సొంత సాగటం అభినందనీయమన్నారు. ముఖ్యమంత్రి పీర్వోగా ప్రజాసంబంధాలు నెలకొల్పి ప్రజాసమస్యల పరిష్కారంకు కృషి చేయాలని కోరారు.

# జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి

ప్రవర్తన నియమావళిని అనుసరిస్తూ కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, అధికారులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవం చేయాలని, ఎక్కడా ప్రజా ప్రతినిధులు పాల్గోనవద్దని అన్నారు. ప్రతి జిల్లాలో వరికోతల ననుసరించి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు షెడ్యూల్ రూపోందించుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కల్పించాల్సిన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎస్ తెలిపారు.

యాసంగి పంట కొనుగోలుకు రాష్ట్ర వ్యాప్తంగా 7149 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించాల్సి ఉంటుందని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతులు కల్పించాలని, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని త్రాగునీటి సరఫరా, టెంట్లు వంటి ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ప్యాడి క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు, టార్పాలిన్లు, గన్ని బ్యాగులు సన్నద్ధం చేసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలు, సిబ్బందికి అవసరమైన శిక్షణ అందించాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సకాలంలో రైస్ మిల్లులకు రవాణా చేసేందుకు అవసరమైన వాహనాలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. చివరి గింజ వరకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని, రైతులు ఎక్కడ తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన అవసరం లేదనే సందేశం రైతుల వద్దకు వెళ్లేలా అవగాహన కల్పించాలని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన ధాన్యం నాణ్యత ప్రమాణాలు, తేమ శాతంపై విస్తృత అవగాహన కల్పించాలని, రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకుని వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. సకాలంలో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుంచి సంబంధిత మిల్లర్లకు కేటాయించాలని, రైస్ మిల్లు వద్ద ఎట్టి పరిస్థితుల్లో ధాన్యం కోత రాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైస్ మిల్లర్ల వద్ద హమాలీల కొరత రాకుండా జాగ్రత్త వహించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలకు నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం రైతులు ధాన్యాన్ని తీసుకుని వచ్చే విధంగా ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో వరిసాగు చేస్తున్న రైతులకు సమీపంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ట్యాగింగ్ చేయాలని, ప్రణాళిక బద్ధంగా కొనుగోలు కేంద్రం వద్దకు రైతు ధాన్యం తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వానాకాలం 2023-24 కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని, భారత ఆహార సంస్థ నిర్దేశించిన సమయానికి రైస్ డెలివరీ చేసే విధంగా ప్రతి జిల్లాలో రైస్ మిల్లుల పనితీరును ఉన్నతాధికారులు పర్యవేక్షించాలని, ప్రతిరోజు రైస్ మిల్లులు పూర్తిస్థాయి సామర్థ్యంతో నడిచేలా చూడాలని, సిఎంఆర్ రా రైస్ డెలివరీ పై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాల్సి ఉంటుందని సిఎస్ పేర్కొన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ త్రాగునీటి సరఫరాలో వచ్చే చిన్న చిన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డు స్థాయిలో త్రాగునీటి సరఫరాకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని, త్రాగునీటి పైప్ లైన్ లీకేజీలు అరికట్టాలని తెలిపారు. జిల్లాలో త్రాగునీటి అవసరాల మేరకు బోరు బావులను, పాత త్రాగునీటి సరఫరా మోటార్లను పునరుద్ధరించాలని, త్రాగునీటి సరఫరా నిమిత్తం అవసరమైన పనులను వెంటనే చేపట్టాలని, ఎక్కడ నిధులకు ఆటంకం లేనందున అత్యంత ప్రాధాన్యతతో త్రాగునీటి సరఫరా పనులు పూర్తి చేయాలని అన్నారు. గ్రామీణ నీటి సరఫరా శాఖ పరిధిలో ఉన్న త్రాగునీటి వ్యవస్థను ఒకసారి పరిశీలించి అవసరమైన మరమ్మత్తులు పూర్తిచేయాలని తెలిపారు. త్రాగునీటి సరఫరాలో ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు సన్నద్ధం కావాలని ప్లాన్ బీ తయారు చేసుకోవాలని అన్నారు. ప్రతి మున్సిపాలిటీలో చివరి వార్డ్, గ్రామాలలో చివరి ప్రాంతం వరకు త్రాగునీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని, త్రాగునీటి సరఫరాకు సంబంధించిన ప్రతి అంశాన్ని రోజు పర్యవేక్షించాలని, ప్రజలకు నీటి సరఫరా లో అంతరాయం ఏర్పడితే ప్రత్యామ్నయ ఏర్పాట్లు సత్వరమే చేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లా వ్యాప్తంగా రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన మేర ప్యాడి క్లీనర్లు వేయింగ్ యంత్రాలు , తేమ యంత్రాలు, ఇతర సామాగ్రి సన్నద్ధం చేస్తున్నామని, వేసవి దృష్ట్యా అవసరమైన సదుపాయాలు కల్పిస్తామని, ఎన్నికల దృష్టిలో ఉంచుకొని ఎన్నికల ప్రవర్తన నియమావళి కట్టుదిట్టంగా అమలయ్యే విధంగా జాగ్రత్తలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఖరీఫ్ 2023-24 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రా రైస్ డెలివరీ సకాలంలో పూర్తి చేసే విధంగా రైస్ మిల్లులను పర్యవేక్షిస్తా మని అన్నారు. జిల్లాలో ఉన్న రైస్ మిల్లులు పూర్తి స్థాయి సామర్థ్యంతో నడిచి ప్రతి రోజూ నిర్దేశించుకున్న లక్ష్యాల మేరకు భారత ఆహర సంస్థకు రా రైస్ డెలివరీ సరఫరా చేస్తామని అన్నారు. త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. బోర్ వెల్ రిపేర్లు, ఫ్లషింగ్ చేపట్టినట్లు తెలిపారు. హ్యాండ్ పంప్ లు పూర్తి స్థాయిలో పనిచేయునట్లు చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త గా 302 బోర్లు మంజూరు చేశామన్నారు. పాలేరు రిజర్వాయర్ నుండి ఖమ్మం పట్టణానికి నీటి సరఫరా ఉన్నట్లు ఆయన తెలిపారు. మిషన్ భగీరథ నీటి సరఫరా లేనిచోట ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకుంటున్నట్లు ఆయన అన్నారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా సహకార అధికారి మురళీధర్ రావు, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, డిపిఓ హరికిషన్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, డిఎమ్ సివిల్ సప్లయిస్ శ్రీలత, ఎఫ్సిఐ ఆర్ఎం రంగ ప్రసాద్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం, రమణీయం

# శ్రీకృష్ణ భగవానుని కళ్యాణ మహెూత్సవం

కల్లూరు, మార్చి26(జనం సాక్షి)
కల్లూరు పట్టణంలో గల శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ఎండోమెంట్ శాఖ, ఆలయ మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్ , అర్చకులు సౌమిత్రి రామాచార్యులు,భక్త బృందం సంయుక్త ఆధ్వర్యంలో శ్రీకృష్ణ భగవానుని అధ్యయన తిర కల్యాణ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు . బ్రహ్మోత్సవాల సందర్భంగా ఈనెల 20వ తేదీ నుండి ప్రతిరోజు సేవా కాలం, విశ్వకేశ ఆరాధన పుణ్యాహ వాచనం, రక్షాబంధనం, అంకురార్పణం, బాల భోగం నివేదన అగ్ని ప్రతిష్టాపన ధ్వజారోహణం గరుడ ముద్దులు, బలి నివేదన , ఎదురుకోరోత్సవం, చతు స్థానార్చన, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ రుక్మిణిసత్యభామ సమేత వేణుగోపాల స్వామి తిరు కళ్యాణ మహెూత్సవం, రథోత్సవం వంటి కార్యక్రమాలు అత్యంత రమణీయంగా కమనీయంగా నిర్వహించారు.భక్తులు, దాతల యొక్క ఆర్థిక సహకారంతో ఆలయ అర్చకులు సౌమిత్రి రామాచార్యులు , మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్, ఆధ్వర్యంలో ఆలయం ఆవరణలో పూల దండలు, డిజైనింగ్ క్లాత్ తో శోభాయమానంగా అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాల స్వామి ఉత్సవమూర్తుల విగ్రహాలను.పట్టు వస్త్రములు , పూలమాలలు, ఆభరణములు, సుగంధ ద్రవ్యములు తో సుందరంగాఅలంకరించారు. బొప్పన శ్రీనాథ్ దంపతులు, జల్లా శ్రీనివాసరావు దంపతులు, స్వామివారి కల్యాణాన్ని జరిపించేందుకు కళ్యాణ తంతుకు సంబంధించి పూజా సామాగ్రితో పీటలపై కూర్చున్నారు.ఆలయ





అర్చకులు సౌమిత్రి రామాచార్యులు, చక్రవర్తుల రామానుజాచార్యులు, కొండ క్రింది రఘురామాచార్యులు, పలువురు బ్రాహ్మణోత్తముల ఆధ్వర్యంలో వేదమంత్రోత్సవాల నడుమ సాంప్రదాయబద్ధంగా మేళ తాళాలతో అంగరంగ వైభవంగా రుక్మిణి సత్యాబామ సమేత సంతాన వేణుగోపాల స్వామి దేవతామూర్తుల కళ్యాణ మహెూత్సవాన్ని సోమవారం రాత్రి నేత్రపర్వంగా జరిపించారు . కళ్యాణం మహెూత్సవాన్ని తిలకించేందుకు వందలాదిమంది భక్తులు ఆలయానికి తరలివచ్చారు. కళ్యాణం అనంతరం దేవతామూర్తులను శేష వాహనంపై అలంకరించి ఆలయం చుట్టూ వందలాది మంది భక్తుల సమక్షంలో సన్నాయి మేళ తాళాలతో వైభవంగా ప్రదక్షణ ఊరేగింపు నిర్వహించి తదుపరి కల్లూరు పట్టణంలోని పురవీధులలో మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా రథోత్సవం నిర్వహించారు. భక్తులుఆలయంలో వేణుగోపాలపాలస్వామి, అమ్మవార్ల మూలవిరాట్ను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆలయం మేనేజర్ ఎస్ వి డి ప్రసాద్, బ్రాహ్మణోత్తములు చక్రవర్తుల రామానుజాచార్యులు , కొండ క్రింది వేణుగోపాలచార్యులు, మరిగంటి శేషాచార్యులు, సౌమిత్రి రఘురాం,పుర ప్రముఖులు,భక్తులు,గుర్రంవెంకటేశ్వరరావు(శ్రీనివాసరావు)దోసపాటి భాస్కర్ రావు, సిలివేరు కృష్ణారావు, కొప్పురావూరి ఆంజనేయులు,బొల్లం రామారావు, బొడ్డు కృష్ణయ్య, అనుమోలు వెంకటేశ్వరరావు, పసుపులేటి వీర రాఘవయ్య, గుండపనేని అనిల్ , వేణుగోపాలరావు, చింతపల్లి రామకృష్ణ,వివిఎస్ శర్మ, శీలం శెట్టి కిరణ్ కుమార్ , స్వర్ణ వెంకటనారాయణ (కేబుల్ టీవీ రమణ) నాళ్ళ నరసింహారావు, బొగ్గవరపు మురళీకృష్ణ, తుమ్మలపూడి పెద్ద పుల్లారావు, పొన్నూరు వెంకటేశ్వరరావు, తదితరులతో పాటుఅధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు.

# వైఎఫ్సిహెచ్ఎస్ ఆధ్వర్యంలో 'పేద' విద్యార్థులకు సువర్ణ అవకాశం..

బూర్గంపహాడ్ మార్చి 26 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో ప్రభుత్వ పాఠశాలల్లో 2023-24 విద్యాసంవత్సరంలో పదవతరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు వైఎఫ్సీహెచ్ఎస్ (యూత్ ఫర్ కాంపిటీటివ్ అండ్ హెల్తీ సోసైటీ) ఆధ్వర్యంలో సూర్యం మెమోరియల్ అవార్డు కింద బహుమతులు అందించడం జరుగుతుందని వైఎఫెసీహెచ్ఎస్ నిర్వాహకులు తేజావత్ జానకిరామ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి రూ.10వేలు, రెండవ బహుమతి రూ.5వేలు, మూడవ బహుమతి రూ.2500 అందించడం జరుగుతుందని, ఇద్దరికి ఒకే మార్కులు వస్తే లాటరీ పద్ధతి ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు డబల్యూ డబల్యూ డబల్యూ. వై ఎఫ్ సి హెచ్ ఎస్. ఇన్ వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవాలని, ఆ వివరాలను సేకరించి అర్హులైన వారికి పై చదువుల నిమిత్తం ఈ అవార్డుతో పాటు నగదు బహుమతి ఉంటుందని తెలిపారు. వీటితో పాటు మ్యాథ్స్, ఇంగ్లీష్ రెండు సబ్జెక్టుల అత్యధిక మార్కుల ఆధారంగా కన్సోలేషన్ కింద రూ.1000 ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ సోసైటీ ద్వారా విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ భాగంగా యువతకు క్రికెట్ టోర్నమెంట్, రైతులకు వ్యవసాయ మెలకువలపై రైతుసెమినార్లు, ఆరోగ్యంపై అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని, పూర్తి వివరాలకు 9949111876, 96769399440 సంప్రదించాలని కోరారు.

# మాజీ ఎంపీ ధర్మబిక్షం జీవితం ఆదర్శప్రాయం..

## -సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):




స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు, మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయమని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ధర్మబిక్షం భవన్ లో మాజీ ఎంపీ ధర్మ బిక్షం 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం బెజవాడ వేంకటేశ్వర్లు మాట్లాడుతూ నిజాం నవాబు రాక్షస పాలన, రజాకార్లు, భూస్వాములు, జమీందాల ఆగడాలను అంతమొందించే ఆలోచనలతో, లక్షలాది పేద ప్రజల హక్కులను స్వేచ్ఛను కాపాడాలని, వారిని ఎదిరించడానికి గుండె ధైర్యంతో నిజంకుశ పాలన అంతం చేయడానికి ఉద్యమాలు నడిపిన గొప్ప వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం అని కొనియాడారు.గీత వృత్తి కార్మికులకు కుల సంఘాల కాకుండా వృత్తి సంఘాలను ఏర్పాటు చేసి కార్మికుల తలరాతలు మార్చటమే కాకుండా దొరలకు ఊడిగం చేసే బతుకుల నుండి విముక్తి చేయించారని అన్నారు. గీత కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపారని, వన పెంపకానికి 5 ఎకరాల జీవోను సాధించి, గ్రామ గ్రామాన తాటి, ఈత వనం పెంచడం ద్వారా ఉపాధి గ్యారెంటీకి పునాదులు వేశారని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూసి, డిండి, ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రాజెక్టులపై పనిచేస్తున్న కూలీల హక్కుల సంక్షేమం కోసం సంఘాలు పెట్టి పోరాటాలు నిర్వహించిన కార్మిక నాయకుడని అన్నారు. ఆ మహనీయుని జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అనంతుల మల్లేశ్వరి, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దోరపల్లి శంకర్, చామల అశోక్ కుమార్, నీల శ్రీనివాస్, గోపగాని రవి, ఎడెల్లి శ్రీకాంత్, దీకొండ శ్రీనివాస్ పెంద్ర కృష్ణ, తాళ్ల సైదులు, హెచ్పిసిఎల్ టాంకర్ సాయిబాబా,దికొండ రవి, పున్నం రమేష్, ఆర్టీసీ సేవ్య, కొత్వాల్ సురేందర్, రూపానివిజయ్, ప్రముఖ లాయర్లు హసన్, తొగటి మురళి, ఎల్ఐసి వెంకట్ రెడ్డి, రహీం, వాడపల్లి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ట్యాంక్ బండ్ పై అమరజీవి ధర్మ బిక్షం గారి విగ్రహం ఏర్పాటు చేయాలి

మర్రిగూడ, మార్చి 26, జనం సాక్షి :

మర్రిగూడ మండల సిపిఐ కార్యాలయంలో అమరజీవి కామ్రేడ్ ధర్మ బిక్షం 13వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది, అమరులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 1922 ఫిబ్రవరి 15 జన్మించి తన విద్యార్థి దశ నుండే కమ్యూనిస్టు పార్టీకి ఆకర్షితులై సాయుధ రైతాంగ తెలంగాణ పోరాటంలో విరోచిత పోరాటం పోయించారని,దున్నే వానికే భూమి, గీసే వానికే చెట్టు కావాలని జరిపిన పోరాటంలో 8 సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపి అనంతరం జరిగిన ఎన్నికల్లో మూడు సార్లు శాసనసభ్యులుగా, రెండుసార్లు పార్లమెంటు సభ్యులుగా ఎన్నికై ప్రజా సమస్యల పరిష్కారం కోసం గీతా కార్మికుల సమస్యలు పరిష్కరించారని,గీత కార్మికులకు సొసైటీలను ఏర్పాటు చేసిన ఘనత ధర్మ బిక్షం గారిదేనని అన్నారు, ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఈదుల బిక్షం రెడ్డి, జిల్లా యూత్ అద్యక్షుడు బూడిద సురేష్, ప్రజా నాట్య మండలి జిల్లా కార్యదర్శి చెల్లం పాండు రాంగరావు, గీతా పని వారాల జిల్లా సహాయ కార్యదర్శి ఎరకల నిరంజన్ గౌడ్, సంఘంమండల కార్యవర్గ సభ్యులు అకుల రాఘమయ్య, ఐతగొని వెంకటయ్య ,%టూ×టాఖీ% మండల కార్యదర్శి ఇస్కిళ్ళ మహేందర్ , సుభాష్, వెంకటేష్, గౌడ సంఘం నాయకులు కుక్కుడపు ముత్యాల గౌడ్, వల్లపు కేశవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ మద్యం, నగదు రవాణా చేస్తే చర్యలు.

## - తహశీల్దార్ ముజాహిద్..

బూర్గంపహాడ్ మార్చి 26 (జనంసాక్షి) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలం తహశీల్దార్ ముజాహిద్ ఎన్నికల సంఘం నిబంధనల మేరకు అక్రమంగా మద్యం, నగదు రవాణా చేసినట్లయితే వాటిని స్వాధీనం చేసుకుని వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం మండల పరిధిలోని మోరంపల్లిబంజర ఎస్ఎస్టీ చెకోపోస్టును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వచ్చిపోయే వాహనాలను సిబ్బందిచే క్షుణ్ణంగా పరిశీలించారు. ఎన్నికల నిబంధన మేరకు రూ.50వేల కంటే మించి నగదు, మద్యం రవాణా చేస్తే వాటిని స్వాధీనం చేసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ ముత్తయ్య, ఇరిగేషన్ ఏఈ పృథ్వీ, రెవెన్యూ, సీఆర్పీఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# బాధితురాలికి 'చేయూత' ట్రస్టు ఆర్థికసాయం..

బూర్గంపహాడ్ మార్చి 26 (జనంసాక్షి)



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండల పరిధిలోని మోరంపల్లి బంజర్ గ్రామంలో ఎస్సీ కాలనీకి చెందిన బాధితురాలు గొల్లమందల రమణకు చేయూత ట్రస్టు నిర్వాహకులు మంగళవారం రూ.5వేలు ఆర్థికసాయం అందించారు. రమణ భర్త చనిపోయి చాలాకాలం కావడంతో ఒంటరిగానే కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తుండేది. రమణ ప్రస్తుతం గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతుండటంతో ఈ విషయం తెలుసుకున్న చేయూత ట్రస్టు చైర్మన్ కైపు లక్ష్మినారాయణరెడ్డి, గౌరవ అధ్యక్షులు కె.వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ కె.నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జక్కిరెడ్డి మల్లారెడ్డి, ట్రెజరర్ పుట్టి రాజేష్, సహాయ కార్యదర్శి గాదె నర్సిరెడ్డిలు వైద్యఖర్చుల నిమిత్తం ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు బాధ్యులు మాట్లాడుతూ ట్రస్టు నుంచి బాధితులకు సహాయ, సహకారాలు అందించడమే కాకుండా దాతల నుంచి కూడా ఆర్థిక సహాయం చేయించడంలో ముందుంటుందని, ట్రస్టు సేవలను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు కార్యవర్గ సభ్యులు కైపు రామచంద్రారెడ్డి, కామిరెడ్డి వెంకటరెడ్డి, శెనగ మల్లేశ్వరరావు, కైపు చిన్న నాగిరెడ్డి, కైపు వెంకటనాగిరెడ్డి, బి.వెంకట్రామిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి భవానీ, ఎస్సీ కాలనీ యూత్ ప్రతాప్ పాల్గొన్నారు.

# ఇసుక ట్రాక్టర్ పట్టివేత..

బూర్గంపహాడ్ మార్చి 26 (జనంసాక్షి)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, బూర్గంపహాడ్ మండలంలో అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను స్థానిక పోలీసులు సోమవారం రాత్రి పట్టుకుని స్టేషన్ కు తరలించారు. ఎస్సై సుమన్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని నాగినేనిప్రోలు రెడ్డిపాలెం (గొమ్మూరు) నుంచి అక్రమంగా ట్రాక్టర్లో ఇసుక తరలిస్తుండగా అందిన సమాచారం మేరకు ఎస్సై సుమన్ తన సిబ్బందితో దాడిచేసి ఆ ట్రాక్టర్ను స్టేషన్ కు తరలించి కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.



# ముచ్చటగా మూడోసారి బిజెపి గెలుపు సాధ్యా సాధ్యాలు : యం డి. షఫీ యు జమ..



ఖమ్మంజిల్లా బ్యూరో,మార్చి26(జనంసాక్షి) కేంద్రంలో బిజెపి మరోసారి... ముచ్చటగా మూడోసారి అధికారంలో రావడం సాధ్య మేనా? అసాధ్యం మా? అనే యక్ష ప్రశ్నల పై పలు కథనాలు వెలువడుతున్నాయి. పలు విశ్లేషణలు సాగుతున్నాయి. బిజెపి గెలుపు ...సాధ్య సాధ్యాలపై... తర్కించే ముందు రాజకీయాలలో ఏదైనా సాధ్యమే.. అని ముందు ఆనుకొని ఆ తర్వాతే అసాధ్యం అనుకోవాలి. ఇది చరిత్ర చెప్పే పాఠం కనుక. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల కు 6 నెలల ముందు కాంగ్రెస్ పార్టీ అధికారంలో వస్తుందని ఎవరైనా భావించారా ? అదేవిధంగా బీ ఆర్ ఎస్ ఇంతగా ఓటమి పాలు అవుతుందని ఊహించారా ? రెండో స్థానంలో ఉన్న బిజెపి మూడవ స్థానానికి పరిమితం అవుతుందని ఆలోచించారా ? లేదుగా... అదేవిధంగా ఈసారి 400 స్థానాలు పక్క .. అంటున్న ప్రధాని మోడీ కలలు నెరవేరుతాయా ? అయితే ఎలా ? కాకుంటే ఎందుకు ? దీనిపైనే ఈ విశ్లేషణ.

మొత్తం భారతదేశంలో బిజెపికి అత్యధిక సీట్లు ప్రసాదించి , పార్లమెంట్లో అధికారంలో రావడానికి ప్రధాన పాత్ర వహిస్తున్న హిందీ రాష్ట్రాలు... ఈసారి మోడీని.. మరోసారి అధి కారం లో రావడానికి తిరిగి మెజార్టీ సీట్లు కట్టబెడతారా ? అంటే.. అత్యధిక రాజకీయ విశ్లేషకులు కష్టం అంటున్నారు. మోడీ వెనుక ఉన్న మీడియా సంస్థలు మాత్రం... ఈసారి మోడీ అన్నట్టు 400 స్థానాలు కైవసం చేసుకోవడం ఖాయమని అంటున్నాయి. 2014లో తొలిసారి మోడీని యుగ పురుషుడిగా కీర్తించి ... ప్రజల మనసులు , మస్తిష్కాలలో ఇంజెక్ట్ చేసిన భావాజాలం బిజెపి కి అధికారం ధారధక్తం చేయడం జరిగింది. నిన్నటి 17వ లోక్సభ ఎన్నికల సందర్భంగా రామ మందిరం, పుల్వామా వంటి ఎజెండాలు ప్రస్తుతం కనిపించకపోవడం , హిందుత్వ నినాదం అంతగా ప్రభావితం చేయకపోవడం గమనించిన కేంద్రంలోని అధికార పార్టీ... సరిగ్గా ఎన్నికల నోటిఫికేషన్ కన్న ముందు .. సిఏఏ పై నోటిఫికేషన్ జారీ చేయడం , ఆ వెంటనే తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి అరెస్టు చేయడం .. వీటి కన్నా ముందు ఎన్నికల బాండ్ వ్యవహారం పార్టీ ప్రతిష్టలను దెబ్బతీస్తుంది అన్న ఆలోచన.. నేపథ్యం , మోడీ మీడియా మినహాయిస్తే ఇతర సర్వేలలో బిజెపికి.. వినవస్తున్న వార్తల ప్రకారం బిజెపి అంతర్గత సర్వే లు కూడా పార్టీకి అంత ఆశాజనకంగా లేదనే విషయం ను స్పష్టం చేస్తున్నాయు. ఇదిలా ఉండగా ఉత్తరాది రాష్ట్రాలలో బిజెపి ఎంత బలంగా ఉందో దక్షిణాది రాష్ట్రాలలో అంత బలహీనంగా ఉందన్న విషయం అందరికీ తెలిసిందే .మొదటి ఎన్నికలు రెండవ ఎన్నికలు బిజెపికి మెజార్టీ దక్కేందుకు కారణమైన అజెండాలు ఈసారి వెతుక్కోవాల్సిన పరిస్థితి. కేవలం హిందుత్వ నినాదమే ఆ పార్టీకి జీవం . నేడు ఆ హిందుత్వ భావజాలం , ప్రజల ఆర్థిక సమస్యలను , ప్రజల నిరుద్యోగ సమస్యలను ఏ మాత్రం పరిష్కరించక పోవడం .. పదే పదే... హిందుత్వ జపం చేస్తే ఇక కుదరదని , భావించిన కేంద్రంలోని కమలనాధుల ప్రభుత్వం ఇలాంటి విపరీత చర్యలకు ఉపక్రమించింది. కాగా , బిజెపి ముచ్చట గా మూడో సారి అధికారం లో రావడం రాదనే అనేక సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈసారి 400 సీట్లు అని మోడీ ప్రకటిస్తున్న ...ఉత్తరాదినా చాలా సీట్లు కోల్పోయే పరిస్థితుల నేపథ్యంలో దక్షిణాది పై కన్నేసి ... గతంలో ఎన్నడూ లేనివిధంగా ప్రచారం , బలమైన , సామాజిక వర్గాల కూ సీట్ల కేటాయింపు ప్రక్రియను చాలా ప్రతిష్ట గా ప్రారబించింది. మహారాష్ట్ర లో శివ సేన, ఎన్ సీ పీ లను చిల్చడం, బీహార్ లో నితీశ్ నిర్వాకం, తిరిగి బీ జే పీ తో జత కట్టడం, మధ్య ప్రదేశ్ లో, రాజస్థాన్ లో కొత్త వారిని సీ ఎం లు గా నియమించ బడటం, బెంగాల్ లో మమత దిది హవా కొనసాగుతోన్నా... క్రమం.. యు పీ లో అభివృధి లేమి, కేవలం బుల్డోజర్ రాజకీయాలు... సీ ఏ ఏ నోటిఫికేషన్ జారీ... మూడు ఈశాన్య రాష్ట్రాలు... మేఘా లయ , మణీ పూర్, నాగా లాండ్ తో పాటూ లక్ష ద్వీప్ లో బీ జే పీ తానూ పోటీ చేయ కుండా మిత్ర పక్షాల కూ మద్దతు ఇ వ్వ డం... ప్రతి కుల పరి స్థితి నీ స్పష్టం చేస్తోంది. ప్రధాన మీడియా వీటిని విస్మరిస్తూ... మోడీ 400 స్థానాలు సంపాదించ డం , ముచ్చట గా మూడో సారి అధికారం లో రావడం తథ్యం అంటుంటే... వాస్తవ పరిస్థితిలు , రాజకీయా లెక్కలూ, సమీకరణాలు, ఎన్నికల వేళ సీట్లు కేటాయించినా కొందరు అభ్యర్థులు విరమించు కోవడం... వంటి ఘటనలు...400 కాదూ , 200 కూడా అసాధ్యం మని స్పష్టం గా చాటి చెబుతున్నాయి.



## డా.పిడమర్తి.రవికి ఎంపీ టికెట్ కేటాయించాలి - సిద్దెల

మణుగూరు, మార్చి 26 (జనంసాక్షి)

మాదిగ వర్గానికి చెందిన డా.పిడమర్తి.రవి కి ఎంపీ టికెట్ కేటాయించాలనీ మాదిగ జే.ఏ.సి.రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమలరావు అన్నారు. మంగళవారం మణుగూరు పట్టణ కేంద్రంలోని డా.బి.ఆర్.అంబేద్కర్ సెంటర్ లోని తమ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి పాల్గొని మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పాటించాలని ,రెండు ఎం.పి.స్థానాలు మాలలకు ఇచ్చిన విధంగా రెండు ఎం.పి.స్థానాలు మాదిగలకు కూడా కేటాయించాలన్నారు. రెండు స్థానాలలో ఒకటి కంటోన్మెంట్ డా..పిడమర్తి.రవి ,రెండవది వరంగల్ పార్లమెంట్ స్థానం మాదిగలకు ఇచ్చి సమన్యాయం చేయాలని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ముఖ్య భూమిక పోషించి 288 పైగా కేసులు మీద వేసుకొని, రాష్ట్ర సాధనకు తన జీవితాన్ని త్యాగం చేసిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు మాదిగ కులానికి నాయకత్వం వహిస్తున్న డా.పిడమర్తి.రవికి కంటోన్మెంట్ నియోజకవర్గ సీటు కేటాయించాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని విజ్ఞప్తి చేశారు..ఈ సమావేశంలో మణుగూరు మండల అధ్యక్షుడు రావులపల్లి వెంకటేశ్వర్లు వేంపల్లి సతీష్ ఇసుకల కృష్ణ ఎస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి చెన్నకేశవ స్వామి దేవాలయంలో ఈ నెల 20న ప్రారంభమైన అధ్యయన బ్రహ్మోత్సవాలు సోమవారం రాత్రి నిర్వహించిన వేడుకలతో ముగిసాయి. చక్రవరి నిర్వహించిన అనంతరం శ్రీ పుష్పయాగం, ద్వాదశారోధన, ధ్వజారోహణం, మూగ బలి, పండిత సన్మానం కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా చైర్మన్ రాజబాబు రెడ్డి మాట్లాడుతూ ఉత్సవాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు మరింగంటి వరదాచార్యులు, ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ, గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీ బిడ్డ జావిద్ కే టికెట్ ఇవ్వాలని కోరుకుంటున్న ప్రజానీకం..

**కష్ట కాలంలో పార్టీని,క్యాడర్‌ను కాపాడిన వ్యక్తి..**

**అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రేస్ అభ్యర్థుల గెలుపులో ప్రధాన భూమిక పొషించిన జావిద్‌ను గుర్తించాలి..**



ఖమ్మంజిల్లా బ్యూరో,మార్చి26(జనంసాక్షి)

గత అసెంబ్లీ ఎన్నికల్లో ముగ్గురు మంత్రులను గెలిపించుకొని పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా తన శాయశక్తుల కృషి చేసిన వ్యక్తులలో ఒక శక్తి ఖమ్మం జిల్లాకు చెందిన ముస్లిం మైనార్టీ బిడ్డ మహమ్మద్ జావిద్. గత 30 ఏళ్ల నుంచి కాంగ్రెస్ పార్టీ జెండాను తన భుజాలపై మోసుకొని కాంగ్రెస్ పార్టీ విధేయుడుగా పనిచేస్తూ అనేక అవమానాలు, అసమానతలు, అవరోధాలు, కష్ట,నష్టాలను భరించి పార్టీ కోసం పనిచేసిన ముస్లిం మైనార్టీ బిడ్డ మహమ్మద్ జావిద్ కు ఖమ్మం ఎంపీ సీటు ఇవ్వాలని రఘునాథపాలెం మండలం నుంచి ఇతర ప్రాంతాల నుంచి ఏజెన్సీ మరియు ఏజెన్సీ యేతర ప్రాంతాల నుంచి కూడా ప్రజలు త%శీ%డోపతండలుగా ఖమ్మం జిల్లా కేంద్రంలోని సంజీవరెడ్డి భవన్ కు విచ్చేసి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు వినతులు సమర్పించిన విషయం కూడా విధితమే.. ఈ ఎంపీ సీటు అభ్యర్థిత్వంపై ఇప్పటికే ఖమ్మం జిల్లాలో ఇద్దరు మంత్రులు ఒక డిప్యూటీ సీఎం తమ కుటుంబ సభ్యులకే ఈ సీటు కావాలని అధిష్టానం వద్ద గట్టిపట్టు పడుతున్నప్పటికీ అన్ని సమాలోచనలు చేస్తున్న అధిష్టానం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలను ఆది నుంచి కాంగ్రెస్ పార్టీ జెండాను మోసిన వారికి కూడా స్థానం కల్పించాలనే అంశంపై సర్వేలు నిర్వహించి ఆ దిశగా పట్టం కట్టే విధంగా అధిష్టానం సమాలోచనలు చేసిందని అనేది సమాచారం. కాంగ్రెస్ పార్టీ మినహాయించి ఏ ప్రభుత్వం చూసినా అగ్రవర్ణాలకే అగ్ర తాంబూలాలు వేసిన దాఖలాలు ప్రస్ఫుటంగా కనిపించేవే .కాంగ్రెస్ పార్టీ అంశంలో సీట్ల కేటాయింపు లో భాగంగా కత్తుల శాంతయ్య సంభాని చంద్రశేఖర్ లాంటి సామాజిక వర్గాల వారికి కూడా సీట్లు ఇచ్చి సామాన్యులకు పట్టంకట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని చెప్పవచ్చు... అదేవిధంగా ఉదయపూర్ డిక్లరేషన్ ను అనుసరించి పార్టీ జెండాను మోసిన వారికి సముచిత ప్రాధాన్యత రాజకీయాలలో కల్పించాలని గీటురాయి కూడా ఆ పార్టీకి ఉంది.. ఆ దిశగా సమాలోచనలు చేస్తే కాంగ్రెస్ పార్టీ మైనార్టీ బిడ్డ జావేద్ కు నూటికి నూరు శాతం ఎంపీ సీటు ఇచ్చి తీరొచ్చు.. కానీ కుల, మత, ఆర్థిక, సమీకరణాల నేపథ్యంలో అగ్రవర్ణాలు ఆర్థికఅంశాల వారికే కాంగ్రెస్ పార్టీ కూడా మళ్లీ ధనిక వర్గానికి పెద్ద పీట వేస్తుందా, లేదా సామాన్యుడికే పట్టం కడుతుందా. అనేది వేచి చూడాల్సింది మరి. మరి కొన్ని గంటల్లో ఖమ్మం ఎంపీ సీటు అభ్యర్థిపై అధిష్టానం నుంచి కన్ఫర్మేషన్ రాబోతుంది. మార్పు రావాలి నుంచి మొదలుకొని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన విషయం అందరికీ విధమే కాగా ఒక సామాన్య కార్యకర్త ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ విజయంలో మంత్రుల జయం లో ఆయన పాత్ర కీలకమని డైరెక్టుగా అధిష్టానం గ్రహించిందని చెప్పవచ్చు కాగా.. పార్టీని నమ్ముకున్న వారికి అధిష్టానం వమ్ము చేయకుండా మైనార్టీ బిడ్డకు సీటు ఇవ్వాలని ప్రజానికం కాంగ్రెస్ అధిష్టననికి విజ్ఞప్తి చేస్తుంది. ఏదేమైనప్పటికీ అధిష్టానం ఆలోచనలు సమీకరణాలు ఏ వైపుకు ఏ రూటుకు తీసుకెళ్తాయో. వేచి చూడాల్సిందే మరి.

## ప్రమాద బీమా చెక్కు అందజేత



ఖమ్మం రూరల్ మార్చి 26 (జనం సాక్షి) మండలంలోని గుర్రాలపాడు గ్రామానికి చెందిన జె.సురేష్ ఇటీవల ప్రమాదవశాత్తు మరణించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న బి ఆర్ ఎస్ మండల నాయకులు శీలం రవికుమార్ బాదిత కుటుంబానికి అండగా ఉంటూ మంగళవారం హైదరాబాదులోని తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా బాదిత కుటుంబానికి రెండు లక్షల రూపాయల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పాలేరు మాజీ శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ లు కార్యకర్తలు ఏ ఆపదలో ఉన్న వారి వెన్నంటే నిలుస్తున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## డయాలసిస్ బాధితుడికి రూ.5 వేల ఆర్థిక సాయం




మణుగూరు, మార్చి 26 (జనంసాక్షి): అనారోగ్యంతో బాధపడుతున్న బాధితుడికి మణుగూరు వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవ్ ఆధ్వర్యంలో ఐదు వేల నగదు ను దోసపాటి నాగేశ్వరరావు చేతుల మీదుగా అందజేశారు. వివరాల్లోకి వెళ్తే మణుగూరు పట్టణానికి చెందిన శ్రీనివాసరావు (వేణు) ఫ్లెక్సీ షాప్ లో పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. డయాలసిస్ కారణంగా బాధపడుతూ కాలం వెళ్లదీస్తూ ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతుండగా. ఈ విషయం తెలుసుకున్న వాసవి క్లబ్ అధ్యక్షులు వెంటనే స్పందించి సహాయం అందజేశారు. నిరుపేదలకు శక్తి మేరకు సాయం అందించడంలో ఆపదలో ఉన్న వ్యక్తులకు మేమున్నామంటూ వాసవీ క్లబ్ మణుగూరు వారు ముందుంటారు. ఈ కార్యక్రమంలో వాసవీ క్లబ్, వాసవీ వనితా వైభవం ప్రతినిధులు ఐపీసీ బండారు నరసింహారావు, జోన్ చైర్మన్ చిట్టూరి శేషుకుమార్, కేసా రాజేంద్ర ప్రసాద్, బొగ్గవరపు అంజలీ, మిట్టపల్లి శ్యామ్, దింటకుర్తి బ్రహ్మయ్య, చిత్తలూరి రమేశ్, మురహరి తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య మహిళ కార్మికులకు చీరల పంపిణీ

ఖమ్మం రూరల్,మార్చి26(జనంసాక్షి)

మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ,ఏదులాపురం పారిశుద్ధ్య మహిళా కార్మికులకు చీరలు పంపిణీ చేశారు.




మంగళవారం సాయి గణేష్ నగర్ లోని మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి కార్యాలయంలో మహిళలకు ఉచితంగా చీరలు అందించారు. 40 మంది పారిశుద్ధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సాయి గణేష్ నగర్ అధ్యక్షులు పోట్ల శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మాధవసేవే మాధవసేవ అని మానవతా దృక్పథంతో పేదలకు సేవలు అందించాలన్నారు ఈ కార్యక్రమంలో మానవ హక్కుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షురాలు తోటకూర అంజమ్మ అధ్యక్షత వహించగా రాజ్ న్యూస్ రిపోర్టర్ సాయి మ్యారేజ్ బ్యూరో మేనేజింగ్ డైరెక్టర్ఎలమందల జగదీష్ ,మానవ హక్కుల పరిరక్షణ ప్రజా సమితి జాతీయ చైర్పర్సన్ చలమల హైమావతి, మద్దిరాల ప్రసాద్ గంధసిరి రమేష్ నరేందర్ రెడ్డి ఆర్ శ్రీనివాస్ ఇంటూరు మాధవి గుండా శ్రీనివాస్ రెడ్డి పుల్లారావు జోగారావు వీరయ్య రుక్మిణి తదితరులు పాల్గొన్నారు

# జర్నలిస్టులకు న్యాయం చేస్తా

## హామీ ఇచ్చిన రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డి

ఖమ్మం రూరల్,మార్చి26క్మజనంసాక్షి)



టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో రూరల్ ఏసీపీని కలిసిన జర్నలిస్టు ప్రతినిధుల బృందంకారేపల్లి బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాధ్యతారహితంగా వ్యవహరిస్తూ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలకు గైరాజరవుతున్న నేపథ్యంలో పలు పత్రికలలో వార్తలు రావడం జరిగింది. ఇట్టి విషయమై ఈనెల 18న అదే కారేపల్లి పాఠశాలలో డిప్యూటేషన్ పై పనిచేస్తున్న ఉపాధ్యాయుడు చేత ఇరువురి విలేకరులపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయాలపై పూర్తిస్థాయి విచారణ జరిపి జర్నలిస్టులకు న్యాయం చేయాలని టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ ఆధ్వర్యంలో జర్నలిస్టు ప్రతినిధుల బృందం రూరల్ ఏసిపి తిరుపతిరెడ్డిని మంగళవారం కలిశారు. అందుకు స్పందించిన రూరల్ ఏసిపి మరోమారు విచారణ చేసి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు ఉపేందర్, భాస్కర్, మందుల ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష, కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, సాయి, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, జిల్లా నాయకులు రోసిరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బొమ్మగాని ధర్మబిక్షం వర్ధంతి వేడుకలు

రామన్నపేట, మార్చి 26 (జనంసాక్షి)

మండల కేంద్రంలో గీతా పనివారుల సంఘం జాతీయ నాయకుడు తెలంగాణ సాయుధ పోరాట సమరయోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం 13వ వర్ధంతి సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరు నరసింహఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా నాయకులు మల్లయ్య మండల నాయకులు గంగాపురం వెంకటయ్య సీనియర్ కామ్రేడ్స్ వీరమల్ల వెంకటయ్య ముత్తయ్య గీతా పనివాళ్ల సంఘం నాయకులు లగ్గోని యాదయ్య, భూపతి నరసింహ, చెరుకు శివరాజ్, కూనూరు సుధాకర్, లక్ష్మీనారాయణ, నరసింహ, నోముల వెంకటేష్, గంగాపురం యాదగిరి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.





# వేతనాలు,పి.ఎఫ్, ఇ.యస్.ఐ సమస్యలు పరిష్కరించక పోతే ఆందోళన తప్పదు.. మంద వెంకటేశ్వర్లు

మధిర ఆర్సి ,మార్చి26(జనంసాక్షి)

మధిర మున్సిపాల్టీలో అన్నీ ఉన్న అల్లుడు నోట్లో శని అన్న చందంగా ఉన్నాయి మున్సిపల్ కార్మికుల కష్టాలు.నెలనెల వేతనాలు సక్రమంగా రాక పస్తులుంటూ పనులు చేస్తున్నారని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ రవిబాబు, తెలంగాణ రాష్ట్ర మున్సిపల్ స్టాఫ్ %ఽ% ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) రాష్ట్ర ఉపాధ్యక్షులు మంద వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. మంగళవారం మధిర పురపాలక సంఘం మేనేజర్ పి.రవిందర్ కు మున్సిపల్ కార్మికులతో కలిసి వినతి పత్రం అందజేశారు. తధానంతరం వారు మాట్లాడుతూ కార్మికుల వేతనాల నుండి ప్రతినెలా పి.ఎఫ్, ఇయస్ఐ పేరుతో సొమ్ము మినహాయిస్తున్నారు కానీ కార్మికులకు ఎటువంటి సమాచారం లేదని ఇయస్ఐ గుర్తింపు కార్డులు అందించలేదని అనారోగ్య సమస్యలు వస్తే పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ప్రభుత్వం మున్సిపల్ రంగంలో పనిచేస్తున్న ఒప్పంద కార్మికులకు బట్టలు, సబ్బులు,నూనెలు చెప్పులు విధిగా అందించాలని ఆదేశాలు ఉన్నా మధిరలో అటువంటి ఏమి కార్మికులకు వర్తించడంలేదన్నారు. మున్సిపల్ కార్మికులు శ్రమ దోపిడికి గురిఅవుతున్నారని శ్రమకు తగిన వేతనాలు ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. మధిర మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా అధికారులు నిర్లక్ష్యం వహిస్తే ఎఐటియుసి మున్సిపల్ కార్మిక సంఘం సహించేది లేదని ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో ఏఐటీయూసీ మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు చటారి నాంగేంద్రం, పుల్లూరి నరేష్, గద్దల శ్రీకాంత్, చటారి కుమార్, ఎంద్రవల్లి చిన్న, చిలివేరు సురేష్, గడ్డం మారతమ్మ, రుద్రారపు నాగమ్మ, గద్దల కుమారి, ఆర్. మారతమ్మ, జి. లక్ష్మి, కనకపుడి అనూ తదితరులు పాల్గొన్నారు.

# భారీ నగదు పట్టివేత



మర్రిగూడ, మార్చి 26, జనం సాక్షి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో వాహనాల తనిఖీలు చేస్తున్న పోలీసులకు భారీగా నగదు పట్టుబడుతోంది. మంగళవారం మర్రిగూడ మండలంలోని చర్లగూడెం X రోడ్డు వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా సరైన పత్రాలు లేకుండా నల్గొండ పట్టణానికి చెందిన వ్యాపారవేత్త మహ్మద్ ముదాసిర్ నుండి 3,30,000/- రూపాయలు స్వాధీనం చేసుకున్నట్లు మర్రిగూడ ఎస్సై రంగారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# పటేల్ రమేష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వెంకటేశ్వర్లు

## రమేష్ రెడ్డికి శాలువా కప్పి సన్మానిస్తున్న కొరాటి వెంకటేశ్వర్లు



పెన్ పహాడ్, మార్చి 26 (జనంసాక్షి) రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల నియమించిన కార్పోరేషన్ చైర్మెన్ నియామకాల్లో భాగంగా తెలంగాణ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పటేల్ రమేష్ రెడ్డిని ధర్మపురం గ్రామానికి చెందిన మాజీ కో ఆప్షన్ సభ్యులు కోరాటి వెంకటేశ్వర్లు మంగళవారం రమేష్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో తిరుమలగిరి కి చెందిన లక్ష్మీ ఇండస్ట్రియల్ వర్క్ ప్రోపరేటర్ నకిరేకంటి కృష్ణ పలువురు ఉన్నారు...

# మాదారం వారంతపు సంత పట్టని మైన్స్

## సంత అభివృద్ధి మరచిన అధికారులు

## చెత్తాచెదారంతో సంత పరిసరాలు



కారేపల్లి, మార్చి (జనంసాక్షి) : స్టీల్ ప్లాంట్ ఆధ్వర్యంలో కారేపల్లి మండలం కొత్తతండా గ్రామపంచాయతీ మాధారం డోలమైట్ టౌన్ షిఫ్ పరిసరాలలో నిర్వహిస్తున్న వారంతపు సంత ను మైన్స్ అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారని ఆ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ప్రతి శనివారం నిర్వహించే సంతలో సౌకర్యాల కల్పన లేక పోవటం సంత వెలవెల పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి మాధారం గ్రామపంచాయతీగా ఉన్న సమయంలో టౌన్‌షిప్ పరిసరాలల్లో సంతను ఏర్పాటు చేసి నిర్వహిస్తుండగా దానిని స్టీల్ ప్లాంట్ అధికారులు తమ ఆధీనంలో తీసుకుని అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సంతలో రేకుల షెడ్డు, త్రాగునీరు, పారిశుధ్య పనులను చూస్తామని అధికారులు తెలిపారు. ఏండ్లు గడుస్తున్న సంత సమస్యలను పరిష్కరించటంలో మైన్స్ అధికారులు అలసత్వం ప్రదర్శిస్తున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. సంతలో పారిశుధ్యం పట్టించుకోక పోవటంతో ఆపరిసరాల ప్రాంత ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అసౌకర్యాల సంతలో వ్యాపారాలు సాగించటానికి వ్యాపారులు సైతం ముందు రాక పోవటంతో సంత వెలవెల పోతుందని వారు వాపోతున్నారు. ఇప్పటికైనా మైన్స్ అధికారులు చొరవ చూపి మాదారం, కొత్తతండా, మంగళితండా గ్రామపంచాయతీ ప్రజలకు అనుకూలంగా ఉన్న సంతను అభివృద్ధిని వెంటనే చేపట్టాలని యూత్ కాంగ్రెస్ వైరా నియోజవర్గ అధ్యక్షులు దారావత్ వినోద్‌నాయక్ కోరారు.



# ప్రజారక్షనే మా ధ్యేయం..

## ఇల్లందు డిఎస్పి చంద్రబాను..

ఇల్లందు, మార్చి 26( జనంసాక్షి):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు రాష్ట్రంలో ఎలక్షన్ కోడ్ అమలు లో ఉన్న సందర్భంగా శాంతి భద్రతలకు అటంకం కలగకుండా ఇల్లందు మండల సరిహద్దు ప్రాంతాలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, ఆదేశానుసారం ఇల్లందు డిఎస్పి చంద్రబాను, ఆధ్వర్యంలో సీఐ కరుణాకర్, నేతృత్వంలో ఇల్లందు ఖమ్మం రహదారి మండల సరిహద్దు అయిన లలితా పురం ,వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేశారు. దీంతోపాటు ఇల్లందు మండల పరిధిలోని నెహ్రూ నగర్ మండల సరిహద్దు ప్రాంతంలో తనిఖీలు ముమ్మరం చేశారు ఇల్లందు గుండాల ప్రధాన రహదారి రూమ్వేడు చెక్పోస్ట్ ప్రాంతంలో



వాహన తనిఖీలు ముమ్మారంగా చేపట్టారు పట్టణంలోకి ప్రవేశిస్తున్న పట్టణం నుండి బయటకు వెళ్తున్న వాహనాలను తనిఖీలు అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని పూర్తిగా వస్తువులు బయటికి తీయించితనిఖీలునిర్వహిస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఆయా ప్రాంత నిర్వహణలో ఉన్న పోలీస్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

# గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

తుంగతుర్తి మార్చి 26 (జనం సాక్షి)

పశువులలో వచ్చే ప్రమాదకరమైనటువంటి గాలికుంటు వ్యాధి టీకాను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశు వైద్యాధికారి కుమారస్వామి  అన్నారు. మంగళవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి పశు వైద్యశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ మేరకు గాలికొంటువ్యాధి టీకాలను పరిశీలించారు అనంతరం ఆన్లైన్ లో టీకాల నమోదును పరిశోధించార ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాలుగు సంవత్సరాలు నిండిన ప్రతి పశువుకు  టీకాలను తప్పకుండా వేయించాలన్నారు.. ఈ వ్యాధి గర్భం దాల్చిన పశువుల్లో వచ్చినట్లయితే కడుపులో దూడలు చనిపోయే ప్రమాదం ఉందన్నారు.పాలిచ్చే పశువులకు ఈ వ్యాధి సోకినట్లయితే పూర్తిగా పాలు తగ్గిపోయే ప్రమాదం ఉందన్నారు.  ప్రభుత్వం ఉచితంగా ఇచ్చే ఈ టీకాను రైతులు సద్వినియోగం చేసుకొని తమ పశువులను కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రవి ప్రసాద్. డాక్టర్ వెంకన్న, డాక్టర్ నవీన్, డాక్టర్ మమత. సిబ్బంది సుష్మ ,మహేష్, బుచ్చిబాబు, రైతులు బిక్షం ,కిరణ్, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.




# మధిర-విజయవాడ ఉదయం సర్వీసు లేక ప్రయాణికులు ఇబ్బందులు

### సర్వీసు చార్టు అమలులో సాకులు

### అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి

మధిర ఆర్సి ,మార్చి26(జనంసాక్షి)

మధిర నియోజక వర్గం నుండి విజయవాడ కు వందలాది మంది ప్రయాణీకులు నిత్యం రాకపోకలు కొనసాగిస్తూ  ఉంటారు,మధిర నుంచి రైలు మార్గం ఉన్నప్పటికీ ప్రధానముగా బస్సు సౌకర్యం మీదనే ఆధారపడుతుంటారు ప్రతి 20 నిముషాలకు బస్సు ఉన్నట్టు చార్టో చూపిస్తున్నప్పటికి  అమలులో నిర్లక్ష్యం వెంటాడుతుంది,ఉదయం  కొంతమంది  ప్రయివేట్ ఉద్యోగస్తులుకు,వివిధ పనులు మీద విజయవాడ వెళ్ళేవారికి ఉదయం 6:30 నిముషముల సర్వీసు నడపక పోవడం వలన విధులకు వెళ్ళేవారు గత కొంత కాలముగా చాలా ఇబ్బందులు పడుతున్నారు సర్వీస్ ఉన్నదీ /లేనీదీ తెలిపే సూచిక బోర్డు లేకపోవటం వలన సమస్య ఎదురవుతున్నది, అసలు సర్వీసు ఉన్నదీ లేనీదీ ఎంక్వయిరీలో ఉన్న వారికే తెలియక పోవడం కొసమెరుపు. కాగా డ్రైవర్లు రావటంలేదని, విద్యార్థుల పరీక్షలకు వెళ్ళాయని అప్పుడప్పుడు పొంతన లేని సమాధానం చెబుతూ సమస్యను దాటవేస్తుండటం కొసమెరుపు,ఏది ఏమైనా ఉదయం 6:30కు మధిర విజయవాడ సర్వీసు పునరుద్ధరించారని ప్రజలు కోరుతున్నారు.

# ఐదు రోజుల ఐడియాధన్ వర్క్ షాప్  ప్రారంభం



ఖమ్మం ఆర్సి,మార్చి26 (జనంసాక్షి ) సృజనాత్మకతతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. మంగళవారం కళాశాలలో ఐడియాధన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన జి. కృష్ణ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో మానవజాతి అభివృద్ధి చెందాలంటే సృజనాత్మకత అవసరమని, అందుకు అవసరమైన సూచనలను వారు ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు.ఆర్ ఐవో వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వర్క్ షాప్ ఐదు రోజుల పాటు జరుగుతుందని, ఈ వర్క్ షాప్ లో విద్యార్థుల ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి, ఒక మంచి నమూనాగా తీర్చడం పై పూర్తి అవగాహన కలుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా? జి. ధాత్రి తెలిపారు. విద్యతో పాటుగా ఇటువంటి వర్క్ షాప్ల నిర్వహించడం వల్ల విద్యార్థులు ఆలోచనలకు పదును పెట్టినట్లు అవుతుందని, క్రొత్త స్టార్టప్పుల్కు పునాదిగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి ఆధునిక కోర్సుతో ఉద్యోగాలలో వేటు పడుతున్న ఈ తరుణంలో విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఉండకపోతే భవిష్యత్తు ప్రశ్నర్థకంగా మారుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా? జి. రాజ్కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాప్ ముగిసే సమయానికి విద్యార్థులలో ఉన్న ఆలోచనలను ఆచరణలో పెట్టి చివరి రోజు ఎక్స్పో నిర్వహిస్తామని వారు తెలిపారు. వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ మరియు విజేతలకు బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఐవో సి.ఈ.ఒ. ఎన్. కార్తిక్, ఎన్. శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటుగా కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇన్ చార్జిలు డా?యన్. శ్రీనివాసరావు, డా స్ఫూర్తి, డా మెర్లిన్ లిండా, డా సుధీర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా? కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా? జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి తుమ్మల చిత్రపటానికి పలాభిషేకం..

### భూములు కబ్జా కాకుండా కాపాడిన మంత్రి తుమ్మల..- ధన్యవాదములు తెలిపిన టేకులపల్లి గ్రామస్తులు..



ఖమ్మం అర్బన్,బ్యూరో26 (జనంసాక్షి)

ఈరోజు ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల టేకులపల్లి, ఆంజనేయ స్వామి ఆలయానికి సంబందించిన సుమారు 3 ఎకరాల పది గుంటల స్థలంలో టేకులపల్లి గ్రామస్తులు అందరూ కలిసి వ్యవసాయ, మార్కెటింగ్, కో ఆపరేటివ్, హ్యాండ్లూమ్ మరియు టెక్స్ టైల్స్ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. 1966వ సంవత్సరంలో కన్యా లాల్ సింగ్ అంజనేయ స్వామి దేవాలయానికి, దేవుని దూప, దీప నైవేద్యం కోసం భూమిని దానం చేశారు. ఆ తరువాత కాలం లో కొంత మంది వ్యక్తులు ఇదే భూమిని వేరే వ్యక్తులకు అమ్మే ప్రయత్నం చేశారు.ఇది గమనించిన టేకులపల్లి గ్రామ ప్రజలు అందరూ కలిసి ఇప్పటి వరకు చట్ట పరంగా న్యాయ పోరాటం చేసి, అన్ని కోర్టుల్లో గెలిచారు.ఇటీవల టేకులపల్లి గ్రామ పెద్దలు అందరూ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు ని కలిసి, సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు  వెంటనే జిల్లా కలెక్టర్ తో ఫోన్ లో మాట్లాడి, ధరణి రికార్డులో నమోదు చేసి, దేవాలయ భూములు కాపాడవలసిందిగా  ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి 3ఎకరాల పది గుంటల భూమిని ధరణి రికార్డు లోకి ఎక్కించి, భూమి రక్షణ కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం చెపడతామన్నారు.దశబ్దాల మా గ్రామ దేవాలయ భూమి సమస్యను వెంటనే పరిష్కరించి మాకు న్యాయం చేసిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల. నాగేశ్వరరావు కు టేకులపల్లి గ్రామ ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.



# ప్రతి రైతుకు రూ.25 వేలు నష్ట పరిహారం ఇవ్వాలి

**బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్ డిమాండ్**

నేరేడుచర్ల (జనంసాక్షి) :

నాగార్జున సాగర్ లో గతంలో 503 అడుగుల నీళ్లు ఉన్నప్పటికీ బిఆర్ఎస్ ప్రభుత్వం నీటిని విడుదల చేసి రైతుల పంట పొలాలని కాపాడిందని, ప్రస్తుతము నాగార్జునసాగర్ లో 510 అడుగులకు పైన నీళ్లు ఉన్నా ఎండిపోతున్న పొలాలకు కాంగ్రెస్ పార్టీ నీళ్లు అందించడంలో కనికరం చూపటం లేదని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు,ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ విమర్శించారు. మంగళవారం నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని బట్టవాని కుంటలో నీళ్లు లేక ఎండిపోయిన పొలాలను అయన పరిశీలించారు.కాంగ్రెస్ పార్టీ రుణమాఫీ ఊసే ఎత్తటం లేదని, రైతుబంధు అందించలేదన్నారు.భూగర్భ జలాలు అడుగంటి, పొలాలు ఎండిపోతుంటే రైతు గుండె పగిలిపోతుందన్నారు.వంద రోజుల్లోనే సుమారు 189 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, దీనికి కాంగ్రెస్ పార్టీయే కారణమన్నారు.జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డి నీళ్లపై స్పందించకపోవడం దారుణమన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతాను అని అంటున్నారని విచారం వ్యక్తం చేశారు.రైతులు ఎకరానికి 30 వేల రూపాయలు పెట్టుబడి అప్పుల పాలవుతుంటే కనీసం రైతులకు పెట్టుబడి సాయం అందించ లేదన్నారు. బిఆర్ఎస్ పార్టీ పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా ఎండిన పంట పొలాలను పరిశీలిస్తున్నట్టు చెప్పారు.రైతులకి పెట్టుబడి సాయం అందించాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ కళ్ళు తెరచి నష్టపోయిన రైతులని ఆదుకోవాలని కోరారు. ఒక్కో రైతుకి 25 వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు.అయన వెంట డిసిసిబి డైరెక్టర్ అప్పిరెడ్డి,మున్సిపల్ మాజీ చైర్మన్ జయబాబు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ లు శ్రీధర్ బాబు,కడెం వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ చేన్నబోయిన సైదులు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు కొనతం లచ్చిరెడ్డి,నియోజక వర్గ అధికార ప్రతినిధి పసుపులేటి నరసింహారావు, ఎంపీటీసీ లింగయ్య,మాజీ సర్పంచ్ నాగరాజు,బిఆర్ఎస్ నాయకులు పిచ్చిరెడ్డి,చిట్యాల శ్రీను,సుందరయ్య,శ్రీను నాయక్,రవీందర్ తదితరులు ఉన్నారు.

## ప్రజల్లో క్షయ పై అవగాహన కార్యక్రమం

**-మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత**

హుజూర్ నగర్, మార్చి 26 (జనంసాక్షి):

ప్రజల్లో క్షయ వ్యతిరేక కార్యక్రమాన్ని భారీ ఉద్యమంగా మార్చి అవగాహనను పెంపొందించాలని మండల వైద్యాధికారి డాక్టర్ పుష్పలత అన్నారు. ప్రపంచ క్షయ నిర్మూలన దినోత్సవం సందర్భంగా లింగగిరిలో జరిగిన కార్యక్రమంలో మంగళవారం క్షయ వ్యాధి నిర్మూలన ర్యాలీ అనంతరం అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ క్షయ వ్యాధిని పూర్తిగా నివారించేందుకు ప్రభావవంతమైన చికిత్స అందుబాటులో ఉన్నట్లు తెలియజేశారు. క్షయ వ్యాధిని కొందరు కలంకంగా భావిస్తున్నారని ఈ భ్రమను పోగొట్టుకొని మన చుట్టుపక్కన రెండు వారాలకు మించి దగ్గు, రాత్రి వేళల్లో చెమటలు పట్టడం, బరువు తగ్గటం, ఆకలి మందగించడం, తేమడ లో రక్తజీరలు వంటి లక్షణాలు కలిగినటువంటి వారు మీ దగ్గరలోని ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరీక్షలు చేయిచుకోవాలని, వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఉచిత మందులు రోగులకు పోషకాహార నిమిత్తం నెలకు 500 రూపాయలు వారి చికిత్స కాలంలో ప్రభుత్వం అందజేస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ పద్మ, హెచ్ ఈ ఓ గజగంటి ప్రభాకర్, ఎస్ టి ఎస్ మమత, ఇందిరాల రామకృష్ణ, శ్రీనివాస్, ల్యాబ్ టెక్నీషియన్ గూడెపు రమేష్, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.




# సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కృషి చేయాలి: గుడిపాటి సైదులు..

తుంగతుర్తి మార్చి 26 (జనం సాక్షి)

సొసైటీ బలోపేతానికి పాలకవర్గం కృషి చేయాలని డీసీసీబీ డైరెక్టర్, సింగిల్విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయ ఆవరణలో నిర్వహించిన మహాజన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సకాలంలో రైతులకు రుణాల రెన్యువల్ తో పాటు కొత్త రుణాలు అందించేందుకు డైరెక్టర్లు కృషి చేయాలని, రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉన్నాయని, వేసవికాలంలో రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు మండలంలో మూడు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తుంగతుర్తి, వెలుగుపల్లి, అన్నారం గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వేసవికాలం దృష్ట్యా కొనుగోలు కేంద్రాల్లో రైతులకు మంచినీటితోపాటు అసౌకర్యాలు కలగకుండా చూడాలని డైరెక్టర్లకు, సిబ్బందికి సూచించారు. ఈ మేరకు బడ్జెట్ ను డైరెక్టర్లు, రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత ఉపేందర్, డైరెక్టర్లు పెండెం యాదగిరి, యనగందుల రామచంద్రు, రవీందర్ రెడ్డి, మజీద్, ఈదప్ప, పూలమ్మ, రామ నర్సమ్మ, బిక్షంరెడ్డి, చాంప్లా, సొసైటీ సీఈఓ వందనపు వెంకటేశ్వర్లు, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.




# ఎండిపోయిన పంట పొలాలకు నష్ట పరిహారం చెల్లించాలి..

**మండల పార్టీ అధ్యక్షుడు.. తాటికొండ సీతయ్య..**



తుంగతుర్తి మార్చి 26(జనం సాక్షి,)

సాగునీరు అందించి రైతులు వేసిన వరి పంటలను కాపాడాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాడికొండ సీతయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వెలుగు పల్లి గ్రామ శివారులో సాగునీ రందక ఎండిన వరి పొలాలను పరిశీలించి మాట్లాడారు. రైతులు ఎంతో కష్టంతో ఎకరానికి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి వరి పంట వేశారని అట్టి వరి పంట సాగునీరు అందకపోవడంతో ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టు నుండి సాగు నీరు ఇస్తామని చెప్పి పంటలు వేసుకున్నాక కాలువల ద్వారా నీరు సరఫరా చేయకపోవడంతో రైతులు వేసిన వరి పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఎండిన పంటలకు ఎకరాకు 25000. రూపాయల చొప్పున నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత 10సం రాలలో ఏ ఒక్కనాడు కూడా ఒక గుంట పొలం ఎండకుండా కెసిఆర్ ప్రభుత్వం పాటుపడ్డదని అన్నారు.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసి. అబద్ధపు వాగ్దానాలతో అధికారం లోకి వచ్చిందని అన్నారు. ఎన్నికల ముందు. 2లక్షలు రుణ మాఫీ చేస్తామని రైతు భరోసా కింద క్వింటాల్ ధాన్యానికి 500బోనస్ ఇస్తామని చెప్పి నేటికీ కూడా అట్టి హామీ నెరవేర్చలేదని అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మోసం చేసి అధికారం లోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ కీ తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ సమావేశం బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములు గౌడ్ ,నాయకులు గొపగాని రమేష్ ,తడకమళ్ల రవి కుమార్ ,మల్లెపాక రాములు, మల్లేష్, వెంకన్న, రాములు,శంకర్ నాయక్ ,తదితరులు పాల్గొన్నారు.

## సాగునీటిని విడుదల చేసి రైతాంగాన్ని ఆదుకోవాలి

**మల్లపాక సాయిబాబా... బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి**



తుంగతుర్తి మార్చి 26 (జనం సాక్షి)

ఎస్సారెస్పీ జలాలను విడుదల చేసి రైతులు వేసిన వరి పంటను కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎకరానికి 20000 పైగా పెట్టుబడి పెట్టి వరి పంట వేసిన రైతుల పరిస్థితి సాగునీరు అందక అగమ్య పరిస్థితిలో ఉన్నారని అన్నారు. తాము వేసిన వరి పంట తమ కళ్ళముందే సాగునీరు అందక ఎండిపోతుండడంతో రైతుల కన్నీళ్ల తో ఆవేదన చెందుతున్నారని అన్నారు. ప్రభుత్వ వెంటనే స్పందించి ఎస్సారెస్పీ జలాలను విడుదల చేసి రైతులు వేసిన వరి పంటలను కాపాడాలని కోరారు. ఒరి ఎండిపోయి నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో %దీజీ% మండల అధ్యక్షులు గాజుల మహేందర్ గారు, ఉపాధ్యక్షులు కత్తుల నరేష్ గారు, %ఎజ్ఎ% ఉప్పుల పద్మాలింగయ్య గారు, నారాయణదాసు నాగరాజు, సుధాకర్, లక్ష్మణ్, సాయికృష్ణ, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## సంఘం భవనం నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఎమ్మెల్యే వీరేశంకు వినతి

రామన్నపేట, మార్చి 26 (జనంసాక్షి)

వంశరాజ్ సంఘం నూతన భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని సంఘం సభ్యులు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ను మంగళవారం వినతి పత్రం అందజేశారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్, శ్యామల సత్తయ్య వంశరాజ్, బండారి దుర్గయ్య వంశరాజ్, ఒంటెద్దు రమేష్ వంశరాజ్, చిందం భిక్షం వంశరాజ్, శ్యామల నాగరాజ్ వంశరాజ్, ఒంటెద్దు ఆనంద్ వంశరాజ్, శ్యామల గణేష్ వంశరాజ్, చిందం యాదగిరి వంశరాజ్, శ్యామల మహేష్ వంశరాజ్, శ్యామల బుచ్చయ్య వంశరాజ్, ఒంటెద్దు బక్కయ్య వంశరాజ్, మంగయ్య, నరసింహ, మారయ్య, బాలకృష్ణ, శ్రీకాంత్, సత్తయ్య, బాల మల్లేష్, మిరియాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



# 30న నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం

## డిసిసి అధ్యక్షుడు శంకర్ నాయక్



నల్గొండటౌన్, మార్చి 26(జనంసాక్షి): నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల సన్నాహక సమావేశం ఈనెల 30న ఉదయం 11 గంటలకు హుజూర్నగర్ నియోజకవర్గం మఠంపల్లి మండలం మట్టపల్లి గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ తెలిపారు. మంగళవారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 28న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీలో సీఈసీ సమావేశానికి వెళ్లాల్సి ఉండడంతో సమావేశాన్ని 30కి వాయిదా వేయడం జరిగిందని పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ సిఇసి సభ్యుడైనందున ఈ సమావేశానికి వెళ్లడం జరుగుతుందని పేర్కొన్నారు. 30న రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ,నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గం ఇంచార్జ్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన సమావేశం యధావిధిగా జరుగుతుందని చెప్పారు. ఎన్నికల సన్నాహక సమావేశానికి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలోని పార్టీకి సంబంధించిన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జీలు పాల్గొంటారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించే దిశగా పార్టీ శ్రేణులను సన్నద్ధం చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశానికి వివిధ కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, మాజీ చైర్మన్లు, ఏఐసీసీ, మెంబర్లు, డిసిసి కార్యనిర్వాహక అధ్యక్షులు, సభ్యులు, జిల్లా, బ్లాక్, మండల గ్రామ, పట్టణ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థల అధ్యక్షులు, కార్యదర్శిలు , జెడ్పిటిసిలు, ఎంపీపీలు,పిఏసిఎస్ చైర్మన్లు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు,తాజా మాజీ సర్పంచ్లంతా హాజరుకావాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు కత్తుల కోటి, మాజీ కౌన్సిలర్లు మందడి శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ ఇంతియాజ్ అలీ, నాయకులు జూలకంటి సైదిరెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్టా రాకేష్, గోలి రవి, పెరిక చిట్టి తదితరులు పాల్గొన్నారు.

## వంశరాజ్ సంక్షేమ సంఘం మండల అధ్యక్షులుగా శ్యామల సత్తయ్య



రామన్నపేట,మార్చి 26 (జనంసాక్షి)

రామన్నపేట మండలం వంశరాజ్ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మేరకు మంగళవారం జరిగిన సమావేశంలో సంఘం అధ్యక్షులు శ్యామల సత్తయ్య వంశరాజ్, ఉపాధ్యక్షులు బండారి దుర్గయ్య వంశరాజ్, ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు రమేష్ వంశరాజ్, జాయింట్ సెక్రెటరీ చిందం భిక్షం వంశరాజ్, కోశాధికారి శ్యామల నాగరాజ్ వంశరాజ్, నాయకులు ఒంటెద్దు ఆనంద్ వంశరాజ్, శ్యామల గణేష్ వంశరాజ్, చిందం యాదగిరి వంశరాజ్, శ్యామల మహేష్ వంశరాజ్, శ్యామల బుచ్చయ్య వంశరాజ్, ఒంటెద్దు బక్కయ్య వంశరాజ్, మంగయ్య, నరసింహ, మారయ్య, బాలకృష్ణ, శ్రీకాంత్, సత్తయ్య, బాల మల్లేష్, మిరియాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డాక్టరేట్ గ్రహీత నకిరేకంటి అశోక్ కి ఘన సన్మానం



రామన్నపేట, మార్చి 26 (జనంసాక్షి)

మండలంలోని వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి అశోక్ కి ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. ఈ సందర్భంగా మండలంలోని జాన్ గోస్పెల్ చర్చి కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం అశోక్ ని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రేపాల ప్రకాష్ గుప్తా, బి. ప్రభువు వరకుమార్, జెఎస్ జెస్సి మార్టిన్, కేజే అబ్రహం కుమార్, జె ఎస్ స్తోత్రమ్మ, స్వర్ణలత, కే శాంతి, ఆర్నాని, డి జేమ్స్, జగదీష్, కృపారాణి, తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి ఎంపీ టికెట్ ను బీసీ నాయకునికి కేటాయించాలి..



యాదాద్రి జిల్లా తుర్కపల్లి మండలం మార్చి 26( జనం సాక్షి) :

బిసి యువ నాయకుడు చల్ల తేజకు భువనగిరి పార్లమెంటు ఎంపీ సీటును కేటాయించాలని తుర్కపల్లి మండల మాజీ సర్పంచ్ సోమోల వెంకటేష్, ములకలపల్లి మాజీ ఎంపీటీసీ ఉమ్లా నాయక్ లు అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి కాంగ్రెస్ యువ నాయకుడు చల్లాతేజ కు ఎంపీ టికెట్ కేటాయించాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో నిరంకుశ పాలన, తెలంగాణ దొరల పాలన అంతం అందించాలని, తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియా గాంధీ ఋణం తీర్చుకోవాలని, అతి చిన్న వయసులోనే తెలంగాణ రాజకీయాల్లోకి అడుగు పెట్టిన చల్ల తేజ కే భువనగిరి ఎంపీ టికెట్ ను కేటాయించాలని మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో ఎంపీ కోమటిరెడ్డి బ్రదర్స్ ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాతలు అండదండలతో పేద ప్రజలకు బడుగు బలహీన వర్గాలకు గత ఐదు సంవత్సరాల నుండి తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఎమ్మెల్యే గెలుపుకు అహర్నిశలు కృషిచేసిన చల్లా తేజను గుర్తించి ఎంపీ టికెట్ కేటాయించాలని కోరారు .ఉమ్మడి నల్లగొండ జిల్లా నాయకులు, కార్యకర్తలు అన్ని పార్లమెంట్ల కంటే భువనగిరి ఎంపీ స్థానంలో బీసీ ఓట్లు అత్యధికంగా ఉన్న ఉన్నందున ఎంపీ స్థానాన్ని బిసి వర్గానికి చెందిన చల్లాతేజకు ఇచ్చిన పక్షాన అందరం కృషి చేసి గెలిపిస్తామని అన్నారు. గెలుపుతో పాటు సోనియా గాంధీ ఆశీస్సులతో రాబోవు ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని గెలిపించుకుంటామని చెప్పారు. ఇక్కడి ప్రజలు మొత్తం కాంగ్రెస్ పక్షాన సుముఖత చూపిస్తున్నారని, చల్లతేజ గత ఐదు సంవత్సరాల నుండి ప్రతి మండలంలో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్లను, స్టడీ మెటీరియల్సు యువకులకు ప్రత్యేకంగా క్రీడా వస్తువులను అందజేస్తూ అనేక సామాజిక కార్యక్రమాల్లో ముందుంటున్నాడని అన్నారు. రాబోవు కాలంలో ఇలాంటి యువతకు టికెట్ ఇవ్వడం పట్ల గెలుపు సులభం అవుతుందని అన్నారు. పార్టీలో పనిచేస్తూ అనేక సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్న చల్ల తేజకు టికెట్ ఇచ్చిన పక్షాన గెలిచి జిల్లా అభివృద్ధికి అనేక విధాలుగా కృషి చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో లునావత్ నరేందర్, లావూరి తిరుపతి, బానోతు నాగేష్, ధరావత్ దేవేందర్, ధరావత్ హుస్సేన్, లునావత్ సుమన్, లక్ష్మణ్ ,సుమన్, కోటేష్, గిరిజన నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ యొక్క విగ్రహాన్ని నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చెయ్యాలి

## బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్



నల్గొండటౌన్, మార్చి 26(జనంసాక్షి)

బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట యోధుడు సాయుధ రైతాంగ ఉద్యమకారుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం 13వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ యొక్క విగ్రహాన్ని నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసి వారి యొక్క జయంతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం అదేవిధంగా విజయవాడ నేషనల్ హైవే కి బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ యొక్క పేరుని నామకరణం చేయాలని కూడా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ యొక్క ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి వారి యొక్క ఆశయ సాధన కోసం పోరాట పటిమని కొనసాగించాలని బహుజన వర్గాలని కోరుకుంటున్నాం. బీసీ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కారింగ్ నరేష్ గౌడ్ ,గౌడ సంఘం కనగల్ మండల అధ్యక్షుడు చింతల విజయ్ కుమార్ గౌడ్ ,కొంపెల్లి రామన్న గౌడ్ ,పొగాకు రవికుమార్ యాదవ్ ,కనకాలరెడ్డి బైరగోని అఖిల, పులకరం మౌనిక ,వస్పరి రాధిక ,మేడి స్వాతి ,బండి రమ్యశ్రీ ,మాదుగుల అంజలి ,గోదా ఇందు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ గురుకుల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు బహుకరణ

నేరేడుచర్ల (జనంసాక్షి)

: నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాపురం బీసీ గురుకుల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు పరీక్ష ప్యాడులను, జూనియర్ ఖో ఖో జెర్సీలను సోనిమ సక్రు సేవాసమితి ఎంఆఊ మిర్యాలగూడ వారు మంగళవారం ఉచితంగా బహుకరించారు. విద్యార్థులు శ్రద్ధగా చదివి మంచిగా పరీక్షలు రాసి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి అటు తల్లిదండ్రులకు, చదువు చెప్పిన గురువులకు స్కూలుకి మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి.వెంకటప్పయ్య, ఉపాధ్యాయుల బృందం,అడ్వకేట్ శ్రీధర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

